# శాతవాహనులు

1. దక్షిణాపథంలో (దక్కన్)లోని మొట్ట మొదటి ప్రజలు ఎవరికి చెందిన వారు?
   ఎ) ఆర్యులు  బి) ద్రావిడులు  సి) ఆంధ్రులు  డి) శిశునాగులు
2. ఐతరేయ బ్రాహ్మణం ఎవరి గురించి తెలుపుతుంది?
   ఎ) కాకతీయులు  బి) పల్లవులు  సి) శాతవాహనులు  డి)తూర్పు చాళుక్యులు
3. శాతవాహనుల మొట్టమొదటి రాజధాని?
   ఎ) శ్రీకాకుళం  బి) ధాన్యకటకం  సి) శ్రీపర్వతం  డి) ప్రతిష్ఠానపురం
4. భదయనేయ అనే శాఖ ఏ మతానికి చెందినది?
   ఎ) జైనమతం  బి) బౌద్ధమతం  సి) వైదికమతం  డి) ఇస్లాం మతం
5. ఇటీవల కరీంనగర్ జిల్లాలో జైనస్థావరమని భావించే మునులగుట్ట ప్రాంతంలో లభించిన నాణేలు ఎవరికి సంబంధించినవి?
   ఎ) శ్రీముఖుడు  బి) యజ్ఞ శ్రీపుత్ర శాతకర్ణి  సి) మొదటి బేతరాజు  డి) రుద్రమదేవి
6. శాతవాహనుల కాలం నాటిదని తేల్చుతున్న మ్యాక (మేక) దోని శాసం. ఏ ప్రాంతంలో లభించింది?
   ఎ) బళ్లారి  బి) నాసిక్  సి) అమరావతి  డి) గంటుపల్లి
7. శాతావాహనుల సమకాలికుడైన ఖారవేలుడు అవలంభించిన మతం?
   ఎ) వైదికమతం  బి) జైన మతం  సి) బౌద్ధ మతం  డి) పైవేవి కావు.
8. జాతక కథలు దేనికి సంబంధించినవి?
   ఎ) బుద్ధుని జన్మ వృత్తాంతం  బి) శాతవాహన రాజుల వంశానుక్రమం
   సి) మహావీరుని జన్మ వృత్తాంతం  డి) అశోకుని మత సిద్ధాంతాలు
9. ప్రాచీన ఆంధ్ర రాజుల కాలంలోని ఘటికలు?
   ఎ) భౌద్ధ విహారాలు  బి) జైన మందిరాలు
   సి) వైదిక విద్యాలయాలు  డి) రాజన్యాయస్థానాలు
10. ఆంధ్రలో సప్తమాతృకా శిల్పాలు ఎక్కడ వున్నాయి?
    ఎ) చేజెర్ల  బి) ఘంటసాల  సి) పెదవేగి  డి) రామప్ప
11. ఆంధ్రుల ప్రసక్తి మొట్టమొదటిసారిగా కనిపించిన చారిత్రక ఆధారం?
    ఎ) రామాయణం  బి) మహాభారతం
    సి) ఐతరేయ బ్రాహ్మణం  డి) ఋగ్వేదం

12. ఈ క్రింది వానిలో ఏది సరియైనది కాదు?

ఎ) శాతవాహన వంశస్థాపకుడు

బి) శాతవాహనులకు ఆంధ్ర భృత్యులకు నామాంతరం కలదు.

సి) శాతావాహనులు తెలుగు భాషను ప్రోత్సహించి అభివృద్ధి పరిచారు.

డి) మెగస్తనీసు తన గ్రంథమైన ఇండికలో ఆంధ్రుల బలపరాక్రమాలను పొగిడాడు.

13. శాతవాహన రాజులు పరిపాలించిన మొత్తం కాలం ఎంత? (సుమారు)

ఎ) 250 సంవత్సరాలు బి) 350 సంవత్సరాలు

సి) 650 సంవత్సరాలు డి) 450 సంవత్సరాలు

14. హథిగుంపా శాసనమును వేయించిన రాజు?

ఎ) ఖారవేలుడు బి) రుద్రదాముడు సి) సహపాణుడు డి) శ్రీముఖుడు.

15. నానాఘాట్ శాసనం వేయించింది ఎవరు?

ఎ) గౌతమీ బాలశ్రీ బి) దేవి నాగానిక సి) వాసిష్టి బాలశ్రీ డి) పుళమామాని

16. 'గైడ్ టు జియోగ్రఫీ' అనే గ్రంథాన్ని ఎవరు రచించారు?

ఎ) మెగస్తనీసు బి) టాలమి సి) గెలీలియో డి) షేక్స్పియర్

17. ఇటీవల ఏ ప్రదేశంలో శాతవాహనుల నాణేలు లభించలేదు?

ఎ) మస్కి బి) భువనగిరి సి) గాజులబండ డి) కొండాపురం

18. బృహత్ కథ గ్రంథ రచయిత?

ఎ) శర్వవర్మ బి) గుణాఢ్యుడు సి) శ్రీముఖుడు డి) హాలుడు

19. ఆచార్య నాగార్జునుడు ప్రభోదించిన బౌద్ధమతం?

ఎ) మహాయాన బి) హీనయాన సి) శ్వేతాంబర డి) దిగంబర

20. ఆచార్య నాగార్జునుడు ఈ క్రింది ఏ శాతవాహన రాజు కొలువులో జీవించెను?

ఎ) యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి బి) రెండో పులమావి

సి) గౌతమీ పుత్ర శాతకర్ణి డి) రెండో శాతకర్ణి

21. శాతావాహనుల వాణిజ్య సంబంధాలు ఈ దేశంతో అభివృద్ధి చెందినవి?

ఎ) బ్రిటన్ బి) థాయ్‌లాండ్ సి) రోమ్ డి) చైనా

22. శాతావాహనుల నాటి భాష, లిపి?

ఎ) సంస్కృతం – తెలుగు బి) ప్రాకృతం – బ్రాహ్మి

సి) మరాఠి – దేవనగరి డి) పైవేవి కావు

23. శాతావాహన సామ్రాజ్యాన్ని అంతంచేసి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన వంశం?

ఎ) బృహత్ఫలాయనులు బి) ఆనంద గోత్రజులు

సి) ఇక్ష్వాకులు డి) మౌర్యులు

24. యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి వేయించిన నాణేలపై ముద్ర?
ఎ) చేప బి) నౌక సి) వృషభం డి) సింహం

25. గౌతమీ బల్సారా వేయించిన నాసిక్, కార్లే శాసనాలు ఎవరి విజయాలను తెలుపుతాయి?
ఎ) శ్రీముఖుడు బి) వాసిష్ఠి పుత్ర పులమావి
సి) గౌతమీ పుత్ర శాతకర్ణి డి) యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి

26. శాతవాహన రాజులలో ఘనుడు?
ఎ) మొదటి శాతకర్ణి బి) రెండవ శాతకర్ణి
సి) యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి డి) గౌతమీ పుత్ర శాతకర్ణి

27. గాథా సప్తశతి గ్రంథ (సంకలన) కర్త?
ఎ) గౌతమీ పుత్ర శాతకర్ణి బి) వాసిష్ఠి పుత్ర శాతకర్ణి
సి) హాలుడు డి) మొదటి శాతకర్ణి

28. నానాఘాట్ శాసనం ఎవరి విజయాలను గురించి తెలియజేస్తుంది?
ఎ) మొదటి శాతకర్ణి బి) శ్రీముఖుడు సి) హాలుడు డి) కృష్ణుడు

29. 'సుహృల్లేఖ' అను గ్రంథాన్ని వ్రాసినవారు?
ఎ) శర్వవర్మ బి) గుణాఢ్యుడు సి) హాలుడు డి) ఆచార్య నాగార్జునుడు

30. శాతవాహన రాజులలో త్రిసముద్ర తోయ పితామహుడు ఏకబ్రహ్మ బిరుదులు గల రాజు?
ఎ) మూడో పులమావి బి) వాసిష్ఠి పుత్ర పులమావి
సి) యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి డి) గౌతమీ పుత్ర శాతకర్ణి

31. గిర్నార్ శాసనం వేయించిన రాజు?
ఎ) రుద్రదాముడు బి) ఖారవేలుడు సి) హస్తివర్మ డి) శాతకర్ణి – I

32. శాతవాహనుల చివరి రాజధాని?
ఎ) శ్రీ పర్వతం బి) కాంచీపురం సి) అమరావతి డి) ప్రతిష్ఠానపురం (పైథాన్)

33. శాతవాహనులు వేయించిన నాణేలలో విరివిగా లభించిన నాణేలు?
ఎ) రాగి బి) పోటిన్ సి) వెండి డి) సీసం

34. ఆంధ్రదేశంలో దొరికిన తొలి ఆంధ్ర శాసనాలు ఏ భాషలో ఉన్నాయి?
ఎ) సంస్కృతం బి) ప్రాకృతం సి) తెలుగు డి) తమిళం

35. ఇటీవల తవ్వకాల్లో బయటపడిన కాల్చిన ఇటుకలతో నిర్మితమైన అతి పెద్ద బౌద్ధస్తూపాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) భట్టిప్రోలు బి) జగ్గయ్యపేట సి) నేలకొండపల్లి డి) అమరావతి

36. శాతవాహనుల కాలంలో గ్రీకు రోమన్‌ల ప్రభావం దేనిపై అధికంగా ఉంది?
ఎ) సాహిత్యం బి) సంగీతం సి) వాస్తు శిల్పం డి) పరిపాలన

37. కళింగ రాజైన ఖారవేలుని సమకాలికుడైన శాతవాహన రాజు?

ఎ) శ్రీముఖుడు బి) రెండవ శాతకర్ణి సి) హాలుడు డి) యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి

38. శాతవాహనుల కాలం నాటి పెద్ద ఓడరేవు బరుకచ్చా (బ్రోచ్) ఏ తీరంలో ఉంది?

ఎ) తూర్పు బి) పశ్చిమ సి) దక్షిణ డి) పైవేవీ కావు

39. మహాక్షాత్ర రుద్రదామునితో పోరాడిన శాతవాహన రాజు?

ఎ) శ్రీముఖుడు బి) గౌతమీ పుత్ర శాతకర్ణి

సి) వాసిష్ఠి పుత్ర పులమావి డి) యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి

40. ఇటీవల బావికొండ వద్ద (భీముని పట్నం) బయటపడిన స్థూపాలు ఎవరి కాలానికి చెందినవి?

ఎ) తూర్పు చాళుక్యులు బి) కాకతీయులు సి) పల్లవులు డి) శాతవాహనులు

41. శాలివాహన శకం ఎప్పుడు ప్రారంభమైంది?

ఎ) క్రీ.పూ. 78 బి) క్రీ.శ. 78 సి) క్రీ.శ. 56 డి) క్రీస్తు శకారంభం

42. శాతవాహనుల మొట్టమొదటి రాజధాని ప్రస్తుతం ఏ జిల్లాలో ఉండేది?

ఎ) శ్రీకాకుళం బి) కృష్ణా సి) గుంటూరు డి) నెల్లూరు

43. విదేశీ బౌద్ధమత ఆధారాలతో ఆంధ్రదేశాన్ని ఏ విధంగా పేర్కొన్నారు?

ఎ) మంజీరక దేశం బి) గోదావరి దేశం సి) ద్రావిడ దేశం డి) ప్రతిష్టానపురం

44. బట్టిప్రోలు ప్రాచీన నామం?

ఎ) సారంగపురం బి) కంటకశిల సి) మోటుపల్లి డి) ప్రతీపాలపురం

45. అశోకుడి శాసనాలు ఆంధ్రాలో లభించిన ప్రాంతాలు?

ఎ) గంటసాల – భట్టిప్రోలు బి) వేంగి – శ్రీకాకుళం

సి) యర్ర గుడి డి) పైవేవీ కావు

46. అశోకుడు బౌద్ధమత ప్రచారానికై ఆంధ్రకు పంపిన మహాదేవుడు మహష మండలంలోని అమరావతిలో ఏ మత వాదాన్ని స్థాపించాడు?

ఎ) మహాయానవాదం బి) చైత్యవాదం సి) హీనయానవాదం డి) పైవేవియు కావు

47. ఇటీవల ఏలూరు ప్రాంతంలోని గంటుపల్లిలో లభించిన శాసనం ఎవరి గురించి తెలుపుతుంది?

ఎ) ఖారవేలుడు బి) రుద్ర దాముడు సి) సహపాణుడు డి) గౌతమీ పుత్ర శాతకర్ణి

48. శాతవాహనుల సామ్రాజ్యంలోని రాష్ట్రాలు?

ఎ) ఆహారాలు బి) రాష్ట్రాలు సి) తాలూకాలు డి) మండలాలు

49. శాతవాహన కాలంలో వ్యాపార అభివృద్ధికి తోడ్పడింది?

ఎ) సంఘాలు బి) శ్రేణులు సి) ఆరామాలు డి) చైత్యాలు

50. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కరీంనగర్ జిల్లాలో కోటిలింగాల వద్ద దొరికిన నాణేలు ఎవరికి సంబంధించినవి?

ఎ) గౌతమీ పుత్ర శాతకర్ణి　　బి) యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి

సి) హాలుడు　　డి) శ్రీముఖుడు

**జవాబులు**

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | బి | 2. | సి | 3. | ఎ | 4. | బి | 5. | ఎ | 6. | ఎ | 7. | బి |
| 8. | ఎ | 9. | సి | 10. | బి | 11. | సి | 12. | సి | 13. | డి | 14. | ఎ |
| 15. | బి | 16. | బి | 17. | బి | 18. | బి | 19. | ఎ | 20. | ఎ | 21. | సి |
| 22. | బి | 23. | సి | 24. | బి | 25. | సి | 26. | డి | 27. | సి | 28. | ఎ |
| 29. | డి | 30. | డి | 31. | ఎ | 32. | డి | 33. | డి | 34. | బి | 35. | సి |
| 36. | సి | 37. | బి | 38. | బి | 39. | బి | 40. | డి | 41. | బి | 42. | బి |
| 43. | ఎ | 44. | డి | 45. | సి | 46. | బి | 47. | ఎ | 48. | ఎ | 49 | బి |
| 50. | డి | | | | | | | | | | | | |

SAKSHI